తేదీ: 17/05/2018

**ది చిత్తూరు సహకార టౌన్ బ్యాంకు లిమిటెడ్, చిత్తూర్, ఆంధ్ర ప్రదేశ్ పై**
**భారతీయ రిజర్వు బ్యాంకు జరిమానా విధించింది**

డైరెక్టర్లు/వారి బంధువులకు రుణాలు ఇవ్వడంలో భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలు మరియు మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించే విధానంగా) లోని సెక్షన్ 46(4) తో కలిపి, సెక్షన్ 47A(1)(c) లోని అధికారాలను వినియోగించుకొని, భారతీయ రిజర్వు బ్యాంకు, ది చిత్తూరు సహకార టౌన్ బ్యాంకు లిమిటెడ్, చిత్తూర్, ఆంధ్ర ప్రదేశ్ పై రూ.10,000/- (రూ. పది వేలు) జరిమానా విధించింది.

భారతీయ రిజర్వు బ్యాంకు, బ్యాంకుకు జారీచేసిన షో-కాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా బ్యాంక్ ఒక లిఖితపూర్వక సమాధానాన్ని సమర్పించింది. ఈ కేసులోని వాస్తవాలను, బ్యాంక్ ప్రత్యుత్తరం మరియు వ్యక్తిగత విచారణ లోని అంశాలను పరిశీలించిన తరువాత, ఈ విషయంపై, భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలను పాటించడంలో బ్యాంకు ఉల్లంఘనలకు పాల్పడినట్లు నిర్ధారణకు వచ్చి జరిమానా విధించాలని నిర్ణయించడం జరిగింది.

**అజిత్ ప్రసాద్**

**పత్రికా ప్రకటన: 2017-2018/3020**

అసిస్టెంట్ అడ్వైజర్